National AIDS Control Organisation

Ministry of Health & Family Welfare
Government of India

# SAMPOORNA SURAKSHA

SURAKSHA SE SAMPOORNA SURAKSHA TAK

# ఎస్‌టిఐ గురించి తెలుసుకోండి, గుర్తించండి మరియు చికిత్స చేయించుకోండి

## ఎస్‌టిఐ అంటే ఏమిటి?

- లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు (ఎస్‌టిఐ) అనేవి సాధారణంగా లైంగిక సంబంధాల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి.
- సమయానికి చికిత్స తీసుకోకపోతే, ఇవి లైంగికంగా సంక్రమించే వ్యాధులకు (ఎస్‌టిడి) దారి తీస్తాయి అలాగే వీటి వల్ల హెచ్‌ఐవి సోకే ప్రమాదం ఎక్కువ.

## సర్వసాధారణమైన ఎస్‌టిఐలు:

- సిఫిలిస్
- గనేరియా
- క్లామిడియా
- ట్రైకోమోనియాసిస్
- జననేంద్రియాలపై హెర్పిస్
- చాంక్రాయిడ్
- జననేంద్రియాలపై పొక్కులు, అంటే హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి)
- హెచ్‌ఐవి మరియు హెపటైటిస్ కూడా ఎస్‌టిఐలే.

# ఎస్‌టిఐ ఎలా వ్యాప్తి చెందుతుంది?

- ఎస్‌టిఐ ఇన్ఫెక్షన్ చర్మం లేదా వీర్యం, యోని ద్రవాలు లేదా రక్తం వంటి శరీర ద్రవాలపై పెరుగుతుంది.
- యోని, నోరు, మలద్వారం, అలాగే శరీరంపై మానని పుండ్లు లేదా గాయాల ద్వారా ఈ ఇన్ఫెక్షన్ శరీరంలోకి ప్రవేశించవచ్చు.
- హెర్పిస్ లేదా జననేంద్రియాలపై పొక్కుల వంటి కొన్ని ఇన్ఫెక్షన్లు, జననేంద్రియాల చర్మం ద్వారా కూడా వ్యక్తికి సోకుతాయి.
- సాధారణంగా అంటువ్యాధి సోకిన వ్యక్తి లేదా అపరిచితులతో లైంగిక సంబంధాల (నోరు, యోని, మలద్వారం) వల్ల ఈ వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

## ఎస్‌టిఐ పరీక్ష

- ఎస్‌టిఐని గుర్తించేందుకు పరీక్ష ఒక్కటే మార్గం
- సకాలంలో ఎస్‌టిఐ చికిత్స కోసం ఎస్‌టిఐ పరీక్ష అత్యవసరం
- సంపూర్ణ సురక్షా కేంద్రాల్లో ఎస్‌టిఐ మరియు హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి

## ఎస్‌టిఐని నివారించేందుకు తీసుకోదగిన కొన్ని ముఖ్యమైన చర్యలు

- ప్రతిసారి కండోమ్‌ను సక్రమంగా మరియు క్రమం తప్పకుండా ఉపయోగించండి
- అన్ని రకాల లైంగిక కార్యకలాపాల్లో కండోమ్‌లను ఉపయోగించండి
- అపరిచితులు లేదా ఒకరి కంటే ఎక్కువ లైంగిక భాగస్వాములతో సంబంధాల్లో కండోమ్‌లను క్రమం తప్పకుండా ఉపయోగించండి
- ఎస్‌టిఐ గురించి మీ భాగస్వామితో చర్చించండి
- క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోండి

#IndiaFightsHIVandSTI

***Follow us***

హెచ్ఐవి మరియు ఎస్‌టిఐ సంబంధిత ఉచిత సంప్రదింపులు, సేవల కోసం సంపూర్ణ సురక్షా కేంద్రాన్ని ........................................................ సందర్శించండి లేదా మరింత సమాచారం కోసం నేషనల్ టోల్-ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్ లైన్ నంబర్ 1097కు కాల్ చేయండి